# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 22 సెప్టెంబరు, 2026 | పేజీలు :08


# రైతులకు ఉత్తమ సేవలు అందించాలి

### కలెక్టర్ గరిమా అగర్వాల్




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల** : ఇన్‌పుట్ డీలర్ల డిప్లొమా కోర్సు పూర్తి చేసుకున్న అభ్యర్థులు రైతులకు ఉత్తమ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టన్సన్ సర్వీస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్ల కోర్సు జిల్లాలోని 40 మంది అభ్యర్థులు పూర్తి చేసుకోగా వారికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ సోమవారం సర్టిఫికెట్లు పంపిణీ చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీఏఈఎస్ఐ కోర్సు లేదా ఇన్‌పుట్ డీలర్ల కోసం డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్, వ్యవసాయంలో ఇన్‌పుట్ డీలర్ల సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఒక సంవత్సరం డిప్లొమా ప్రోగ్రాం రూపొందించి మేనేజ్ సంస్థ ఆధ్వర్యంలో ఎస్ఏఎంఈటీఐ వారి నుంచి శాస్త్రవేత్తలు, అర్హత కలిగిన నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణ అందించారని తెలిపారు. నేల ఆరోగ్య నిర్వహణ, వ్యవసాయ ఉత్పాదకతలో నేల ఆరోగ్యం, దాని ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం, ఇంటిగ్రేడెట్ తెగులు నిర్వహణ పద్ధతులను నేర్చుకోవడం వ్యవసాయ పనిముట్లు, పరికరాలు, యంత్రాలపై పరిచయం విస్తరణ, విధానాలు, పద్ధతులు, రైతులతో సమర్థవంతంగా సంభాషించడానికి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, విత్తన ఉత్పత్తి, నిర్వహణను అర్థం చేసుకోవడం, నీటి పారుదల పద్ధతులను నేర్చుకోవడంపై శిక్షణ అందించారని వివరించారు. ఈ కోర్సు విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేసి రైతులకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించేందుకే గ్రీవెన్స్ డే

ఎస్పి అశోక్ కుమార్

**ప్రజాపక్షం/-జగిత్యాల టౌన్** : సమస్యలను పరిష్కరించేందుకే గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ సోమవారం ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 12 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్పీకి నేరుగా వివరించారు. ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను జిల్లా ఎస్పీ తెలుసుకొని సంబంధిత పత్రాలను పరిశీలించి ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించేందుకు కట్టుబడి ఉందని, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తోందని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు ఉన్నారు.





# ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి** : ఖరీఫ్–2026 సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి.శ్రీరాములుతో కలిసి ఖరీఫ్–2026 ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో ఎంత మొత్తంలో ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందో, రైతుల విత్తన, సొంత అవసరాలకు మినహాయించి కొనుగోలు కేంద్రాలకు ఎంత ధాన్యం వచ్చే అవకాశం ఉందో సమగ్ర అంచనాలు సిద్ధం చేసి సమర్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ధాన్యం నిల్వకు అవసరమైన స్థలాలను ముందుగానే గుర్తించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ గోదాములను ఇతర అవసరాలకు వినియోగించే ముందు సంబంధిత అధికారులకు తప్పనిసరిగా సమాచారం అందించాలని ఆదేశించారు. ధాన్యం నిల్వకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రణాళికను ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని తెలిపారు.మండలాల వారీగా పంట కోతల షెడ్యూల్‌కు అనుగుణంగా అవసరమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే సమయానికి రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాలకు వచ్చేలా రైతులకు ముందుగానే సూచనలు అందించాలని తెలిపారు. నాణ్యత ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ, పౌరసరఫరాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాలు, పరికరాల వినియోగం తదితర అంశాలపై అవసరమైన శిక్షణ అందించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా సహకార అధికారి శ్రీమాల, ఎస్‌డబ్ల్యూసీ రీజినల్ మేనేజర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కార్మికులకు పనిముట్లు, రక్షణ పరికరాలు




# నిమజ్జనానికి పటిష్టమైన చర్యలు

### ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



## పౌష్టికాహారం అందించాలి

**సోమన్‌పల్లి సర్పంచ్ గంగన్న**

ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని సోమన్‌పల్లి సర్పంచ్ గంగన్న పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని సోమన్ పల్లి గ్రామంలో సోమవారం అంగన్వాడీ కేంద్రంలో జాతీయ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు, తల్లులకు పోషక ఆహారంపై అవగాహన కల్పించారు. అనంతరం ఆరోగ్యవంతమైన పిల్లల తల్లులు, పోషణ లోపం ఉన్న పిల్లల తల్లుల మధ్య అనుభవం పంచుకొనే సమావేశం నిర్వహించారు. పౌష్టికారం ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ గోనే మల్లేశం, సూపర్వైజర్ శ్రీలక్ష్మి, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మి, గర్భిణీ, బాలింతలు పాల్గొన్నారు.

## మహనీయుడు బాపూజీ

ప్రజాపక్షం/పెగడపల్లి : స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 141వ వర్ధంతి సందర్భంగా సోమవారం మండల పద్మశాలి సేవా సంఘం భవనంలో ఘన నివాళులు అర్పించారు. మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గాజుల గంగా మల్లేశం, గౌరవ అధ్యక్షుడు భోగ భూమయ్య, ఉపాధ్యక్షుడు గాలిపల్లి సత్యం, ప్రధాన కార్యదర్శి అందె వెంకటేశం, కార్యదర్శి భోగ గంగాధర్, కోశాధికారి భోగ గోపి కృష్ణ, యూత్ అధ్యక్షుడు సాంబార్ లక్ష్మి నారాయణ,గ్రామ శాఖ అధ్యక్షులు గాజుల నర్సయ్య, కముటం రాయమల్లు, తోట చందు పాల్గొన్నారు.

# మాటలకు, చేతలకు ఎటువంటి పొంతన లేదు

**రూ.200 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి**

**సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి**




ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన మాటలకు చేతలకు ఎటువంటి పొంతన లేదని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు నేరుగా కార్మికుల సమస్యలు తెలుసుకోవడానికి ఏ ఒక్కరోజు కూడా ప్రయత్నాలు చేయలేదని సిపిఐ సిరిసిల్ల పట్టణ కార్యదర్శి పంతం రవి విమర్శించారు. సోమవారం సిపిఐ కార్మిక భవనంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. మంత్రుల స్థాయిలో యజమానులతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏనాడూ వారు మాట్లాడలేదని పరిష్కారం దిశగా ఆలోచించలేదని అన్నారు. సిరిసిల్ల పవర్‌లూం కార్మికుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గతంలో ప్రభుత్వ ఉత్పత్తులకు 10 శాతం యారన్ సబ్సిడీ ఇచ్చేవారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యారన్ సబ్సిడిని ఇవ్వడం లేదని మండిపడ్డారు. కార్మికులను ఓనర్లుగా చేసే వర్కర్ టు ఓనర్ పథకాన్ని మధ్యలోనే ఆపివేశారని దీనిని చూస్తే కార్మికుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతోందని విమర్శించారు. వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కార్మికుల కోసం 6 కోట్ల చీరలు ఆర్డర్లు ఇచ్చామని గొప్పగా చెప్పుకుంటున్నారని చీరలు ఇతరాత్ర ప్రభుత్వ ఆర్డర్లు ఇచ్చి ఉత్పత్తి చేయించుకుంటున్నారే తప్ప వారికి రావాల్సిన సుమారు రూ.200 కోట్ల బకాయిలు పెండింగ్‌లో పెట్టడం మూలంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలోపు ఆ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు నల్ల చంద్రమౌళి, జిల్లా కమిటీ సభ్యులు సోమ నాగరాజు, గాజుల లింగం, రమేశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గుర్రం నర్సాగౌడ్



ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ : కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గంగాధర మండలానికి చెందిన సీనియర్ నాయకులు గుర్రం నర్సాగౌడ్ నియమితులయ్యారు. సోమవారం కరీంనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో చొప్పదండి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం ఆయనకు అధికారికంగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ఏలాంటి పదవులు ఆశించకుండా కాంగ్రెస్ పార్టీ కోసం నిస్వార్థంగా పని చేసిన గుర్రం నర్సాగౌడ్ అంకితభావాన్ని గుర్తించే ఈ బాధ్యతలు అప్పగించామని తెలిపారు. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన నిజమైన కార్యకర్తలకు కాంగ్రెస్‌లో ఎల్లప్పుడూ సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. గంగాధర మండలంతో పాటు చొప్పదండి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని నర్సాగౌడ్‌కు సూచించారు. తనపై విశ్వాసంతో ఈ పదవిని అప్పగించిన ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యంతోపాటు రాష్ట్ర మంత్రులకు, జిల్లా పార్టీ పెద్దలకు గుర్రం నర్సాగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. అధిష్టానం ఆదేశాలమేరకు క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతకు పాటుపడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తానని ఆయన స్పష్టం చేశారు.

## చదువుతోపాటు క్రీడల్లోనూ...

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్థానిక సర్పంచ్ ఎలుగందుల నర్సింలు చేతుల మీదుగా స్పోర్ట్ కిట్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోహరచారికి అందించారు. సోమవారం పేరెంట్స్ మీటింగ్‌కు హాజరయ్యారు. విద్యార్థుల కోసం యాభైవేల రూపాయల విలువచేసే కిట్ పాఠశాలకు అందించి మాట్లాడారు. చదువుతో పాటుగా క్రీడల్లోను రాణించాలని ఆయన అన్నారు. పాఠశాలకు ప్రతిభను తీసుకురావాలని మంచి కీర్తి ప్రతిష్ఠను తీసుకురావాలని కోరారు.విద్యార్థుల కోసం తనవంతు సహకారం తప్పకుండా ఉంటుందన్నారు.

## కొలువుదీరిన కొత్త పాలకవర్గం



ప్రజాపక్షం/చందుర్తి : చందుర్తి మండల కేంద్రం లోని ఫ్యాక్స్ నూతన పాలకవర్గం సోమవారం బాధ్యతలు స్వీకరించారు.12 మంది డైరెక్టర్లతో పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీచేయగా గసికంటి ప్రభాకర్ చైర్మన్ గా , మిగతా వారు డైరెక్టర్లు గా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## మత్తు పదార్థాలపై విస్తృత తనిఖీలు

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంలోని బొప్పాపూర్, గొల్లపల్లి బస్టాండ్ సమీపంలోని కిరాణా, బేకరీ షాపుల్లో పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు పలు దుకాణాల్లో సోదాలు నిర్వహించామని, మత్తు పదార్థాలు విక్రయించిన, రవాణా చేసిన షాపు యాజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ బృందంతో కానిస్టేబుల్ సదర్ల సతీష్ ఉన్నారు.

## టిఆర్ఎస్‌లో చేరిన మహిళలు



**టిఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ మజీద్**

ప్రజాపక్షం/వీర్నపల్లి : పాంచజన్య పథకాలే అస్త్రంగా తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితక్క ముఖ్యమంత్రి అయ్యేవరకు శ్రమిస్తామని సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ ఎం.డి. మజీద్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో సోమవారం మండల నాయకులు బండి శ్రీహరి, నియోజవర్గ మహిళా ఇంచార్జ్ కదిరే రేణుక, మండల నాయకురాలు పోతారం పద్మ, యువ నాయకుడు జావిద్‌ల ఆధ్వర్యంలో పార్టీ సమాయత్త కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుండి దాదాపు 50 మంది మహిళలు స్వచ్ఛందంగా టిఆర్ఎస్‌లో పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల నాయకులు కోనేటి పర్వయ్య, బొమ్మనవేణి పర్వరాములు, పోతారం మహేష్, సల్వాల ముత్తవ్వ, నీరటి సుమలత, క్యారం సుకన్య, గంగాధరి కృపతోపాటు మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్న ప్రసాద పంపిణీలో జీవన్ రెడ్డి

ప్రజాపక్షం/రాయికల్ : పట్టణంలోని నాగారం వాడలో నాగారం యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్‌రెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్నం రవి, కౌన్సిలర్లు బత్తిని మహేశ్వరి నాగరాజు, రాకేష్ నాయక్, మున్సిపల్ కమిషనర్ మనోహార్ గౌడ్, నాయకులు దావా సురేష్, శ్రీధర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, గోపి, రాజారెడ్డి, అనిల్, బర్కం మల్లేష్, భూమన్న, ఏనుగంటి రవి, పొన్నం చిట్టి తదితరులు పాల్గొన్నారు.అలాగే నాగారం యూత్ సభ్యులు సంజీవ్, శ్రీకాంత్, రాజేష్‌తో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులు, స్థానికులకు భోజనం వడ్డించారు.

## ఎస్‌సి, ఎస్‌టి, బిసి అభ్యర్థులకు సివిల్స్ ఉచిత శిక్షణ

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.సంగీత**

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష–2027కు సన్నద్ధమవుతున్న ఎస్సీ, ఎస్టీ,బీసీ అభ్యర్థులకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందించనున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. సంగీత ఒక ప్రకటనలో తెలిపారు.రాజేంద్రనగర్‌లోని గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో శ్రీ రామ్స్ ఐఏఎస్ కోచింగ్ సంస్థ సహకారంతో రెసిడెన్షియల్ విధానంలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ అందించనున్నట్లు, ప్రవేశ పరీక్ష ద్వారా అభ్యర్థుల ఎంపిక, ఉచిత శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థులను ఆబ్జెక్టివ్ టైప్, ఆప్టిట్యూడ్ పరీక్షల ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. సివిల్ సర్వీసెస్ పరీక్ష–2027కు సన్నద్ధమవుతున్న అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించకూడదు శిక్షణకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించకూడదని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు welfare.sriramsias.com వెబ్సైట్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.సెప్టెంబర్ 23 వరకు దరఖాస్తులుఆన్‌లైన్ దరఖాస్తులను సెప్టెంబర్ 23 సాయంత్రం 6.00 గంటల వరకు సమర్పించవచ్చని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. సంగీత తెలిపారు.మరిన్ని వివరాలకు సంప్రదించండిశిక్షణకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9121087421 ఫోన్ నంబర్‌ను ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు సంప్రదించవచ్చని అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తిరుగుబాటు చేసిన యోధుడు లక్ష్మణ్ బాపూజీ

**మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి**



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : నాటి భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిపై అదేవిధంగా తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం రజాకార్లపై తిరుగుబాటు చేసిన పోరాట యోధుడు ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అని సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి కొనియాడారు. సోమవారం కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని కొండ లక్ష్మణ్ బాపూజీ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఖాదీర్ పాషా, వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సబ్బని హరీశ్, కార్యవర్గ సభ్యులు, యువజన విభాగం కార్యవర్గ సభ్యులు, పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, చేనేత వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనం భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి

**డిసిపి భుఖ్యా రాంరెడ్డి, ఏసిపి గజ్జి కృష్ణ**



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : విఘ్నాలను పాపే వినాయకుడి నిమజ్జనం భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించాలని డిసిపి భూక్యా రామ్ రెడ్డి ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు. సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ రావు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో సర్కిల్ పరిధిలోని ఉత్సవ కమిటీ నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డీసీపీ రామ్ రెడ్డి, ఏసీపీ గజ్జి కృష్ణ మాట్లాడుతూ వినాయకుని ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని డిజెలు వద్దు భాజాలే ముద్దు అని ఉత్సవ కమిటీ నిర్వాహకులకు సూచించారు. డీజే నుండి వెలువడే శబ్దంతో ఎంతో ఉన్నత భవిష్యత్తు ఉన్న యువకులు అకాల మరణాన్ని పొందుతున్నారని అలాంటి డీజేలను నిషేధించాలని అన్నారు. స్థానిక సిఐ, ఎస్ఐలతో కలిసి సుల్తానాబాద్ పట్టణంలోని 12వ వార్డులో వినాయకుని దర్శన అనంతరం సుల్తానాబాద్‌లోని ఊర చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఐ రంజిత్ రావు, ఎస్సైలు చంద్రకుమార్, మధుకర్‌లతో పాటు కాల్వ శ్రీరాంపూర్ జూలపల్లి ఎస్సైలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించేందుకే ప్రజావాణి

**ప్రజాపక్షం/ఎండపెల్లి :** సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది అని ఎండపెల్లి ఎంపీడీఓ కృపాకర్ పేర్కొన్నారు.ఎండ పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం అధికారులు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలపై దరఖాస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సాయికుమార్,తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు పర్యాటకం, ప్రాధాన్యంపై వ్యాస రచన పోటీలు

**ప్రజాపక్షం/మల్యాల :** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా మల్యాల మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యార్థులకు పర్యాటకం ప్రాధాన్యం అనే అంశంపై ప్రతిభా పోటీలు సోమవారం నిర్వహించారు.మండల వి ద్యా శాఖ ఆధ్వర్యంలో వ్యాస రచన,చిత్రలేఖనం, వక్తృత్వం అనే మూడు విభాగాల్లో ఈ పోటీలు జరిగాయి. నెల 27న జరిగే జిల్లా స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయసింహారావు, ఉపాధ్యాయులు శ్రీధర్, రవి, సరస్వతిలు, పాల్గొన్నారు.

## గల్ఫ్‌లో వినాయక ఉత్సవాలు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** వినాయక నవ రాత్రుత్సవాలను పురస్కరించుకుని గల్ఫ్ దేశమైన దుబాయ్ లో మండలంలోని సంగెం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన యువకులు తెలంగాణ యూత్ దుబాయ్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స ంగెం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ యూత్ దుబాయ్ సభ్యులు ప్రసాద్, రత్నం, మహేష్ , బాలు పాల్గొన్నారు.

## భూములపై అనుమతిలివ్వద్దు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** గత 50 సంవత్సరాలుగా ఓబులాపూర్ అటవీ ప్రాంతాన్ని సంరక్షించుకుంటున్నామని,వివాదాస్పదంగా ఉన్న సర్వే నెంబర్ల అటవీ భూములపై ఎలాంటి సాగుకు అనుమతులు ఇవ్వద్దని ఓబులాపూర్,ఓబులాపూర్ తండ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్యప్రసాద్ కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు.అటవీ భూమిలోని 285,286,287,288,291,292,103/1 సర్వే నెంబర్లలో భూములు ఉన్నాయని కలిసిన వారిలో సర్పంచులు తోట మాధురి రాజారెడ్డి లకావత్ కాంతి జవహర్లాల్, మాజీ సర్పంచి రవి,వివిఎస్ఎస్ చైర్మన్ బాజాగౌడ్,వైస్ చైర్మన్ పల్లె శేఖర్,వన సంరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పదవులు ఒకరికి.. కుర్చీలు మరొకరికనే విధానం సరికాదు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని అహంతోనే మాజీ ఎంపీపీ నల్ల రాజన్న జర్నలిస్టులపై దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని తక్షణమే మండల పాత్రికేయులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్ అన్నారు.ఈ మెరకు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గతంలో కూడా ఎంపీపీగా ఉన్న నల్ల రాజన్న వ్యతిరేక వార్తలు రాసిన పత్రికను బహిష్కరించాలంటూ హుకుం జారి చేసిన సందర్భాలు ఉన్నాయని, ప్రస్తుతం కూడా అదే తంతును కొనసాగిస్తూ బెదిరింపులకు పాల్పడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ అధిష్టానం స్పందించి రాజన్నపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల వెలికితీయడంలో జర్నలిస్టు పాత్ర కీలకం అని బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు అధికారంలో ఉన్న జర్నలిస్టుల సలహాలు సూచనలతో మండల అభివృద్ధికి కృషి చేశామని గుర్తు చేశారు.పదవులు ఒకరికి కుర్చీలు మరొకరి అనే విధానం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఇలాంటి ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్,మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కదుర్క నరసయ్య, మాజీ వైస్ చైర్మన్ శరత్ గౌడ్, నాయకులు కాటిపెల్లి ఆది రెడ్డి,రంగురామా గౌడ్,గోవింద్ నాయక్ ప్రసాద్, నరేష్ రెడ్డి, తీట్ల రాజేష్, సతీష్, లక్ష్మీ నరసయ్య,న్యామతాబాద్ రాజు,ఉయ్యాల లక్ష్మణ్, రాజారెడ్డి,కొంపల్లి రాజు,మకిలి రాకేష్,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# పోషకాహారంతోనే చిన్నారుల సంపూర్ణ వికాసం



"పోషకాహారమే పిల్లల బంగారు భవిష్యత్తుకు బాట!"

**ప్రజాపక్షం/కోరుట్ల :** సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడటంతో పాటు పోషకాహార లోపాన్ని నివారించవచ్చని కోరుట్ల అంగన్వాడీ సూపర్‌వైజర్ భారతి అన్నారు.జాతీయ పోషక మహోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కోరుట్ల పట్టణంలోని 14వ వార్డు రహ్మత్‌పురా 2 అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలకు సమతుల్య ఆహారం, పోషక విలువలు, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. శరీరానికి అవసరమైన వివిధ రకాల పోషకాలు అందేలా రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరు ధాన్యాలు, పాలు తదితర పోషక పదార్థాలను భాగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని అర్హులైన చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూపర్వైజర్ భారతి సూచించారు. జాతీయ పోషక మహోత్సవం ఉద్దేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పోషకాహార ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించేందుకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చింత అరుణ,కల్వకోట ప్రేమలత, అంగన్వాడీ హెల్పర్లు చాంద్ సుల్తానా,షాకేరా బేగం, గర్భిణీలు,బాలింతలు,కిశోర బాలికలు,చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ విరాళం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇస్రాజ్‌పల్లి గ్రామంలోని పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఇస్రాజ్ పల్లి ప్రగతిశీల కార్యాచరణ కమిటీ ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.పాఠశాలలో తాగునీటి సమస్య ఉందని తెలుసుకున్న కమిటీ సభ్యులు పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన,సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రగతిశీల కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలోని పాఠశాలకు సోమవారం ఒక వాటర్ ప్యూరిఫైయర్ (నీటి శుద్ధీకరణ యంత్రం)ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల కార్యాచరణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. విద్య, వైద్యం, క్రీడలు, గ్రామాభివృద్ధి సేవా కార్యక్రమాలను ప్రధానంగా తీసుకుని ప్రజలకు అవసరమైన సందర్భాల్లో తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విరాళం పట్ల ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు కమిటీ సభ్యుల సామాజిక బాధ్యతను ,సేవా నిరతిని ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోస్కుల జలంధర్,ఉప సర్పంచ్,రాజమల్లయ్య,చిర్ర గంగాధర్,వెంకటేష్ గౌడ్ ,వార్డు సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు,కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టాలి




ప్రజావాణిలో అధికారులకు టీజేఎస్ నాయకుల వినతి

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నంలో గత కొన్ని నెలలుగా కోతుల సంచారం తీవ్రంగా పెరిగి ప్రజలు భయాందోళనకు గురవుతున్నందున తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని (టీజేఎస్) నాయకులు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలోని ప్రజావాణిలో సోమవారం ఎంపీడీవో సిహెచ్. గణేష్, తహశీల్దార్ బిఎస్ఎస్ వరప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా టిజేయస్ నాయకులు మాట్లాడుతూకోతులు ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడంతో పాటు మహిళలు, చిన్నారులు, వృద్ధులపై దాడులు చేస్తున్నాయని, పెంపుడు జంతువులకు సైతం ముప్పుగా మారాయని నాయకులు తెలిపారు.కోతులను పట్టుకుని సురక్షితంగా అడవుల్లోకి తరలించి ప్రజలకు రక్షణ కల్పించాలని వారు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్, మండల అధ్యక్షులు కంతి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఏశాల గంగారెడ్డి,నాయకులు ఎండీ రిజ్వాన్, కె.హరీష్,ఎ.సురేష్, కస్తూరి భూమేశ్వర్, పాల్గొన్నారు.

## ఇన్నోవేషన్ టీచర్ అవార్డు అందుకున్న కాశెట్టి శ్రీనివాస్



**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రభుత్వ పాఠశాలల్లో వినూత్న బోధనా పద్ధతులతో విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న ఉపాధ్యాయులను ప్రోత్సహించేందుకు హైదరాబాద్‌కు చెందిన జటాధర ఎడ్యుకేషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలో హైదరాబాద్ హరిహర కళాభవన్‌లో అవార్డుల ప్రదానోత్సవం సోమవారం నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా 50 మంది ఉపాధ్యాయులకు ఇన్నోవేషన్ టీచర్ అవార్డులు అందజేయగా, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తుమ్మెనాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాశెట్టి శ్రీనివాస్ అవార్డు అందుకున్నారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి,జటాధర సంస్థ ప్రతినిధులు ఆయనను శాలువాతో సత్కరించి అవార్డు అందజేశారు.కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ దినకర్ బాబు,మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారి, వీఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధి వి.మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అవార్డు పొందిన సందర్భంగా మండల విద్యాధికారి సీతాలక్ష్మి శ్రీనివాస్‌ను అభినందించారు.

## డిజెలకు నో పర్మిషన్

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** గణేష్ నిమజ్జన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించినట్లు జగిత్యాల రూరల్ ఎస్ఐ ఆర్.ఉమాసాగర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సోమవారం గణేష్ మండపాల నిర్వాహకులు, యువజన సంఘాలకు విజ్ఞప్తి చేశారు. అధిక శబ్దం కారణంగా రక్తపోటు, గుండె వేగం పెరగడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వారు తెలిపారు. డీజేలకు బదులుగా సంప్రదాయ డప్పులు, భజనలు, కోలాటాలు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో గణేష్ ని మజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని జగిత్యాల రూ రల్ మండల ప్రజలకు ఎస్ఐ ఉమాసాగర్ సూచించారు. గణేష్ ని మజ్జనాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు,యువజన సంఘాలు,భక్తులు పోలీసులకు స హకరించాలని జగిత్యాల రూరల్ ఎస్ఐ ఉమాసాగర్ విజ్ఞప్తి చేశారు.

## భూమి స్వాధీనం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం భర్తీపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 376/2లో ఉన్న 5 ఎకరాల 19 గుంటల ప్రభుత్వ భూమిని మండలంలోని ఓ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అక్రమంగా డీ1 పట్టా చేయించుకున్నారని ఆరోపిస్తూ భర్తీపూర్ గ్రామస్తులు సోమవారం ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. మెట్‌పల్లి ఆర్డీవో కార్యాలయంతో పాటు ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బీఎస్ఎస్ వరప్రసాద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన గ్రామస్తులు,సదరు పట్టాను రద్దు చేసి ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని గ్రామస్తులు తహసిల్దార్‌ను కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో మాజీ సర్పంచ్ సంగం సాగర్, సొంతి మోహన్ బాబా యోగి, రైతులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థినికి ఆర్థిక చేయూత



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన ఉప్పుల శ్రీనిధి ఖమ్మంలోని మమత మెడికల్ కళాశాలలో ఇటీవల ఎంబీబీఎస్ సీటు సాధించింది. అయితే స్వర్ణకార వృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్న తండ్రి శ్రీనివాస్‌కు సంవత్సరానికి సుమారు రూ.3 లక్షల ఫీజు చెల్లించడం భారంగా మారింది. విద్యార్థిని వైద్య విద్యకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో 'స్టూడెంట్ అడాప్షన్ ప్రోగ్రామ్' కన్వీనర్ డా.గొల్లపెల్లి గణేశ్ దాతలు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పలువురు దాతలు ముందుకు వచ్చి రూ.1.25 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తాన్ని సోమవారం డాక్టర్ ఇందారపు రామకృష్ణ చేతుల మీదుగా విద్యార్థినికి అందజేశారు. పేద విద్యార్థిని భవిష్యత్తుకు అండగా నిలిచిన దాతలకు డా.గొల్లపెల్లి గణేశ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థిని తండ్రి శ్రీనివాస్, సామాజిక సేవకులు రంగు లక్ష్మీ నరహరి, స్తంభంకాడి జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ

**ప్రజాపక్షం/గన్నేరువరం :** గన్నేరువరం మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ వినాయక స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని గౌడ సంఘం మండల అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్ ప్రారంభించారు. మండప నిర్వాహకులు గౌడ సంఘం ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ట్రేవిస్ పరికరం ప్రారంభం

**ప్రజాపక్షం/గంగాధర :** గంగాధర మండలంలోని కొండాయపల్లి గ్రామంలో పశువుల చికిత్సకు ఉపయోగించే ట్రేవిస్ పరికరాన్ని వినియోగంలోకి తీసుకొచ్చారు. గ్రామ సర్పంచ్ మల్యాల తిరుపతి (వినయ్ సాగర్) కృషితో మండల పశు వైద్యాధికారి డా.రేణుక ఆధ్వర్యంలో గ్రామంలోని చెరువు కట్ట వద్ద కొత్తగా పరికరాన్ని ఏర్పాటు చేసి సోమవారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పశువైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## సేవా తత్పరత చాటుకున్న పారమిత హెరిటేజ్ విద్యార్థులు

**ప్రజాపక్షం/కొత్తపల్లి :** కొత్తపల్లి మండలంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు తమలోని ఉదారత స్వభావాన్ని, సేవా తత్పరతను చాటుకున్నారు. పాఠశాలలోని పారమిత సియస్ఆర్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు కరీంనగర్‌లో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా కరీంనగర్‌లోని హౌసింగ్ బోర్డు కాలనీలోని వీరభద్ర వృద్ధాశ్రమాన్ని, ముకరాంపురలోని కేర్ నియో హెల్పింగ్ హాండ్స్ అనే విద్యార్థుల అనాథాశ్రమాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపికృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు, రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోదావరిని పరిశీలించిన చైర్మన్

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా మంథనిలో వినాయకుల నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముందస్తు గోదావరి తీర ప్రాంతంలో పోలీస్, సంబంధిత అధికారులతో పరిసరాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ వారి వెంట వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కమిషనర్ మనోహర్ రెడ్డి, మంథని సీఐ బుద్ధి స్వామి, ఎస్సై ఎన్ సందీప్, గౌతమేశ్వర ఆలయ చైర్మన్ గుండా రాజు, లక్ష్మీ నారాయణ ఆలయ చైర్మన్ తిరుమలేష్, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నీటి విడుదలపై బిజెపి ధర్నా.. ఓ డ్రామా



**ప్రజాపక్షం/కొత్తపల్లి :** మంత్రులు ఎప్పటికప్పుడు గణేశ్ నవరాత్రి ఉత్సవాలపై నిమజ్జన ఏర్పాట్లపై నీటి విడుదలపై వివిధ సందర్భాల్లో వారం రోజులుగా మానిటరింగ్ చేస్తున్నారని బిజెపి ధర్నా చేసిన 5 నిమిషాల్లో ప్రభుత్వం నీటి విడుదలపై నిర్ణయం తీసుకున్నట్లు తప్పుడు ప్రకటనలు చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్తపల్లి మండలం చింతకుంటలోని ఎస్సారెస్పీ కాలువను సందర్శించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 11 గంటలకు బిజెపి ధర్నా పెట్టి 11 గంటలకు నీరు విడుదలవుతుందని తెలుసుకొని 10.30 గంటలకే ధర్నా చేయడం డ్రామాకు పరాకాష్ట అని అన్నారు. ఎప్పటికీ డ్రామా ట్రిక్స్ పని చేయవని బిజెపి నాయకులు తెలుసుకోవాలని హితవు పలికారు. ఆదివారం నుంచి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని ఇప్పటికే మిషనరీలు వచ్చాయని కెనాల్‌లో పూడికతీత పనులు పూర్తి అయ్యాయని స్పష్టం చేశారు. ఇవన్నీ ఏర్పాట్లు జరుగుతుంటే బిజెపి ధర్నా చేయగానే 5 నిమిషాల్లో వారి పోరాటంతో ప్రభుత్వం నీటి విడుదలకు నిర్ణయం తీసుకుందని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూములు కాపాడాలని కలెక్టర్‌కు బాధితుల మొర

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** భూములకు సరైన పత్రాలు లేవంటూ పాల్పడుతూ డబ్బులు డిమాండ్ చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని మానకొండూర్, తిమ్మాపూర్ మండలాలకు చెందిన బాధితులు జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు. సోమవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. బాధితులు వివరాల ప్రకారం.. తాము వ్యవసాయం, వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. అయితే రేణికుంట గ్రామానికి చెందిన బొంగాని రాజు గౌడ్, బానాల కరుణాకర్ అనే వ్యక్తులు తమ అనుచరులతో కలిసి తరచూ వ్యవసాయభూములు, వ్యాపార సముదాయాల్లో అక్రమంగా చొరబడుతున్నారని ఆరోపించారు. మీ భూములకు సంబంధించి సరైన



పత్రాలు లేవని ఆ భూములు మావే అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అడిగినంత డబ్బు చెల్లిస్తే ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని లేదంటే ప్రాణాలు తీస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు వ్యక్తులపై గతంలోనూ కమీషనరేట్ పరిధిలో పలు భూకబ్జా, బ్లాక్‌మెయిల్ కేసులు, బైండోవర్ కేసులు నమోదయ్యాయని బాధితులు ఆరోపించారు. తమను మానసిక క్షోభకు గురి చేస్తున్న వీరిపై వెంటనే చట్టపరిమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో గురజాల జయరామయ్య, అట్ల శ్రీధర్, గుర్రం మహేందర్ రెడ్డి, ల్యాగల బాపురెడ్డి, అమరం రాజిరెడ్డి, బొల్ల సుధాకర్, యామ రాజు పలువురు రైతులు పాల్గొన్నారు.

# విద్యా వలంటీర్లను నియమించాలి

### టిఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణప్రసాద్ గౌడ్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రాథమిక పాఠశాలలో విద్యా వాలంటీర్లను నియమించాలని టిఆర్‌టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణప్రసాద్ గౌడ్, బోయన్నగారి నారాయణలు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సోమవారం బోయినపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో టిఆర్‌టిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని ఇట్టి కొరతను తాత్కాలికంగా తీర్చడానికి ప్రభుత్వం వెంటనే విద్యావాలంటీర్లను నియమించాలన్నారు. శాశ్వత ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సీ నిర్వహించి ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న ఎస్జీటీల కొరతను నివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌టిఎఫ్ బోయినపల్లి మండల అధ్యక్షుడు సిరిపురం రవీందర్, ప్రధాన కార్యదర్శి చిలకపాటి రాజశేఖర్, ఉపాధ్యక్షులు శ్రీరాముల సతీష్, టిఆర్‌టిఎఫ్ నాయకులు నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గుట్టను చదును చేసి స్కూల్ నిర్మాణం వద్దు

### కలెక్టర్‌కు మోరపల్లి గ్రామస్థుల వినతి

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామ శివారులోని మోరపల్లి గుట్టను చదును చేసి ప్రభుత్వ పాఠశాల నిర్మించాలనే నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని గ్రామస్థులు కోరారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ పాఠశాల నిర్మాణాన్ని తాము స్వాగతిస్తున్నామని, అయితే పాఠశాల నిర్మాణానికి గుట్ట ప్రాంతాన్ని ఎంపిక చేయడంపైనే తమకు అభ్యంతరం ఉందని గ్రామస్థులు తెలిపారు. రూ.25 కోట్ల అదనపు వ్యయం మోరపల్లి గుట్ట సర్వే నంబర్ 154లో సుమారు 8 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గుట్టను చదును చేసి పాఠశాల నిర్మాణానికి అనువుగా మార్చాల్సి ఉంటుందని గ్రామస్థులు పేర్కొన్నారు. సుమారు 50 అడుగుల ఎత్తులో ఉన్న గుట్టను ప్రొక్లెయిన్లతో తొలగించడం, రాళ్లను బ్లాస్టింగ్ ద్వారా పగలగొట్టడం, అనంతరం పునాదులు ఏర్పాటు చేయడం వంటి పనులకు భారీగా అదనపు ఖర్చు అవుతుందని వారు తెలిపారు.

**లక్ష చెట్ల తొలగింపుపై ఆందోళన :** గుట్టను చదును చేసే క్రమంలో పెద్ద సంఖ్యలో చెట్లను తొలగించాల్సి వస్తుందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు లక్ష చెట్లు నరికివేయాల్సి వస్తుందని వారు పేర్కొంటూ,దీనివల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు భూగర్భ జలాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. మోరపల్లి గ్రామానికి మిగిలి ఉన్న ముఖ్యమైన గ్రామ ఆస్తుల్లో ఈ గుట్ట ప్రాంతం ఒకటని, తరతరాలుగా గ్రామస్థులు ఈ ప్రాంతాన్ని కాపాడుకుంటూ వస్తున్నారని వారు తెలిపారు.



**ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించాలి :** మోరపల్లి పరిసరాల్లో అదనపు ఖర్చు లేకుండా పాఠశాల నిర్మాణానికి అనువైన ప్రభుత్వ సమతల భూములు అందుబాటులో ఉన్నాయని గ్రామస్థులు తెలిపారు. గుట్టను చదును చేయడం ద్వారా ఎదురయ్యే పర్యావరణ, ఆర్థిక, భవిష్యత్ సమస్యలను పరిశీలించి, పాఠశాలను మరో అనువైన సమతల ప్రదేశంలో నిర్మించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను మోరపల్లి గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్యాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఆగునూరి గంగారాజం,మాజీ ఉపసర్పంచ్ ప్రకాష్, దమ్ము లింగారెడ్డి, మాజీ ఎంపీటీసీ దొంగ మోహన్ రెడ్డి,నాయకులు దుమల దేవయ్య, అబ్బిల్లా, బేతి రాంమోహన్‌రెడ్డి, కన్నవేణి అమరేందర్‌రెడ్డి, ఎడమల నారాయణ రెడ్డి, దీకొండ రమేష్, తురగ జైపాల్, కాలగిరి తిరుపతి రెడ్డి, ఎడమల రాజిరెడ్డి, ఎడమల మల్లారెడ్డి, బోల్లె వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## గణపతిని దర్శించుకున్న సిపిఐ డివిజన్ కార్యదర్శి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్ జనగామలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులు ఏర్పాటు చేసుకున్న గణపతి మండపాలను సిపిఐ డివిజన్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ దర్శించుకున్నారు. గణపయ్య దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన కోరుకున్నారు. సోమవారం ఆయన జనగామలోని శివాలయం, ముదిరాజ్ నగర్, రాణాప్రతాప్ నగర్, యాదవ నగర్, ఇందిరమ్మ కాలనీ, గణేష్ నగర్‌లలో ఉన్న గణపతులను దర్శించి, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

### ఎంపీడీవో ప్రవీణ్ కుమార్

**ప్రజాపక్షం/ముత్తారం :** గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ముత్తారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డిలు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ గ్రామాల ప్రజల నుండి ఐదు దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చిన ఈ అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చదువులో ప్రతిభకు చేయూత



మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేత

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని ప్రైమరీ, హైస్కూల్‌లో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు చెరుకు నరసింహారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చెరుకు మహేందర్ రెడ్డి చేతుల మీదుగా స్కాలర్‌షిప్‌లు అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు రూ.2,106, హైస్కూల్ విద్యార్థులకు రూ.5,800, ఇంటర్ విద్యార్థికి రూ.2,000, అనాథలు, వితంతువులకు రూ.15,000 చొప్పున మొత్తం రూ.24,906 విలువైన స్కాలర్‌షిప్‌లు, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆర్థిక పరిస్థితులు చదువుకు ఆటంకంగా మారకూడదనే ఉద్దేశంతో ట్రస్ట్ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వేడుకలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న గణేశుడి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన వేడుకలను అత్యంత ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పెద్దపల్లి జిల్లా ముత్తారం ఎస్సై రవికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ముత్తారం పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించిన ఉత్సవ కమిటీ నిర్వాహకులతో ఆయన ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ.. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల సూచనలను పాటిస్తూ, బుధవారం జరుగనున్న నిమజ్జన వేడుకలను ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా, అందరూ సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలు, యువత, నిర్వాహకులు పోలీసు శాఖకు పూర్తిగా సహకరించాలని ఎస్సై రవికుమార్ విజ్ఞప్తి చేశారు.

# దాతృత్వం చాటుకున్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**ప్రజా పక్షం/భైంసా :** గోపాలరావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల భైంసాలో 2026–27 విద్యా సంవత్సరానికి కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ప్రారంభమైన ఎం.ఎ. ఇంగ్లీష్, ఎం.కామ్. పిజి కోర్సులకు సంబంధించిన అప్లికేషన్ ఫీజు చెల్లింపునకు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆర్థిక సహాయం అందించారు. ఈ మొత్తాన్ని కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్యకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ, ముధోల్ నియోజకవర్గాన్ని విద్యా హబ్‌గా తీర్చిదిద్దాలన్న తన సంకల్పంలో భాగంగా గోపాలరావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో పీజీ కోర్సులు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్య కోసం సుదూర



ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా, స్థానికంగానే నాణ్యమైన ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో పీజీ కోర్సుల ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే పీజీ కోర్సులకు అనుమతులు లభించడం, విద్యార్థులకు ప్రవేశాలు అందుబాటులోకి రావడం కళాశాల అభివృద్ధిలో మరో ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య మాట్లాడుతూ, కళాశాలలో పీజీ కోర్సులు ప్రారంభించేందుకు ఎమ్మెల్యే రామారావు పటేల్ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. పీజీ కోర్సుల అప్లికేషన్ ఫీజు చెల్లింపునకు సైతం ఆర్థిక సహాయం అందించడం ఆయన విద్య పట్ల ఉన్న నిబద్ధత, దాతృత్వానికి నిదర్శనమని అన్నా రు. కళాశాలకు ఎలాంటి అవసరం వచ్చినా "తానున్నాను" అంటూ అండగా నిలుస్తూ, విద్యార్థుల అభ్యున్నతికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పూర్వ ప్రాథమిక సెక్షన్ ప్రారంభం



**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండల పరిధిలోని మర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో నూతనంగా మంజూరైన పూర్వ ప్రాథమిక (ప్రీప్రైమరీ) సెక్షన్ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బోథ్ మండల విద్యాధికారి (ఎంఇఒ) మహమూద్ హుస్సేన్ రిబ్బన్ కట్ చేసి నూతన తరగతి గదిని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ,ప్రాథమిక పాఠశాలల ఉన్నతికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని తెలిపారు. బాల్యంలోనే చిన్నారులకు పటిష్టమైన విద్యా పునాది వేయాలనే లక్ష్యంతోనే పూర్వ ప్రాథమిక తరగతులను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. గ్రామంలోని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ నాణ్యమైన విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శిలా బాయి, ఉప సర్పంచ్ రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుఅమరేందర్,ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లపై విద్యుత్ భద్రతా తనిఖీలు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ సర్కిల్ పరిధిలో వినాయక చవితి నిమజ్జన కార్యక్రమాలను పురస్కరించుకుని చేపడుతున్న విద్యుత్ భద్రతా ఏర్పాట్లను సోమవారం ఎనర్జీ ఆడిట్ సూపరింటెండింగ్ ఇంజనీర్ గోపి కృష్ణ, నిర్మల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ రమేష్ స్వయంగా పరిశీలించారు. పట్టణంలోని బంగల్‌పేట్ చెరువు వద్ద ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన ప్రాంతాన్ని సందర్శించి,విగ్రహాల ఊరేగింపు మార్గాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయి సిబ్బందికి పలు కీలక సూచనలు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఈ లు మాట్లాడుతూ ఊరేగింపు మార్గంలో మరియు నిమజ్జన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన లైటింగ్, తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ లైన్లు, స్తంభాలు, ఇతర పరికరాల పట్ల గణేష్ మండపాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉంటూ తగిన సురక్షిత దూరం పాటించాలని సూచించారు.ఎలాంటి



విద్యుత్ ప్రమాదాలకు తావులేకుండా పక్కా భద్రతా చర్యలు చేపట్టాలని, నిమజ్జనం పూర్తయ్యే వరకు నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా, సురక్షితంగా ముగిసేలా క్షేత్రస్థాయి అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే స్పందించి పరిష్కరించాలని నిర్మల్ డివిజన్ డీఈ (టెక్నికల్) వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రజావాణి దరఖాస్తులు వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి,తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఒ రాథోడ్ రమేష్,డిప్యూటీ కలెక్టర్ రాకేష్, ఆర్‌డిఒ దేవీదాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ విభాగం బలోపేతానికి ముందడుగు

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండల మైనారిటీ అధ్యక్ష పదవితో పాటు, మండల కార్యవర్గ బాడీ నియామకానికి సంబంధించిన ప్రతిపాదనల జాబితాను జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ కి సోమవారం అందజేయడం జరిగింది. బోథ్ మండలంలో పార్టీని, మైనారిటీ విభాగాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా,పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే క్రియాశీలక నాయకులు, యువత పేర్లతో కూడిన ప్రతిపాదనను పంపడం జరిగింది. మా ప్రతిపాదనను సానుకూలంగా స్వీకరించి, త్వరలోనే సమర్థవంతమైన నూతన కార్యవర్గాన్ని ప్రకటిస్తామని హామీ ఇచ్చిన జిల్లా అధ్యక్షుల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ మండల ముఖ్య నాయకులు, షేక్ అబుద్, షేక్ మహమ్మద్, మొహమ్మద్,అబ్రర్ రైముద్దీన్,అబ్దుల్ అలీమ్,షేక్ అమిరుద్దీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ సూపరిటెండెంట్ ను కలిసిన గౌడ కులస్తులు

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** ఇటీవల జిల్లా నూతన ఎక్సైజ్ సూపరిటెండెంట్ గా బాధ్యతలు చేపట్టిన వేముల శ్రీనివాస్ ను లోకేశ్వరం మండల శ్రీ కౌండిన్య గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించి,శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘ మండల అధ్యక్షులు స్వామి గౌడ్,గౌరవ అధ్యక్షుడు రమేష్ గౌడ్,సంఘ సభ్యులు




భూమాగౌడ్,నాగేష్ గౌడ్, హరిగౌడ్,నరేష్ గౌడ్,బామ్ని భూమా గౌడ్,సాగర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ శిశు మందిర్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



**ప్రజాపక్షం/తానూర్ :** ప్రసిద్ధ భోసి శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుని ఆలయంలో సోమవారం ఆధ్యాత్మిక,భక్తి శోభ సంతరించుకుంది.గణేష్ ఉత్సవాల సందర్భంగా భోసి గ్రామంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థ అయిన శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు స్వామివారి సన్నిధిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు భక్తి గీతాలు ఆలపిస్తూ, ఆకర్షణీయమైన నృత్య ప్రదర్శనలతో భక్తులను అలరించారు.చిన్నారుల ప్రతిభను చూసి భక్తులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వినాయకుని ముందు చిన్నారులు చేసిన నృత్యాలు, పాటలు ఆలయ ప్రాంగణంలో భక్తిభావాన్ని మరింత పెంచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా హిందీ దివస్ వేడుకలు

**ప్రజాపక్షం/భైంసా :** భైంసా పట్టణంలోని గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో సోమవారం హిందీ దివస్ వేడుకలు వైభవంగా జరిగాయి.హిందీ విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్ పాండే మాట్లాడుతూ... జాతీయ సమైక్యతను పెంపొందించడంలో, భారతీయ సంస్కృతిని పరిరక్షించడంలో హిందీ భాష కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. నేటి కాలంలో హిందీ ద్వారా అనేక ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు.డాక్టర్ జె. ఓంప్రకాష్ పటేల్ నిర్వహణలో, వందేమాతరంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో విద్యార్థులు కబీర్, తులసీదాస్, రహీంల దోహాలను ఆలపించి భావాలను వివరించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు డాక్టర్ భీమ్‌రావు, ఇర్ఫాన్, ఆరే రాజు, డాక్టర్ యు. రవి కుమార్, డాక్టర్ కె. రఘునాథ్ తదితరులు కృత్రిమ మేధస్సులో హిందీ పాత్ర, తెలుగు,హిందీ సంబంధాలు,అంతర్జాతీయ స్థాయిలో హిందీ ప్రాముఖ్యతపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది,పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని జవలా(బి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారుతి పటేల్ బిందగే, ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి మృతి వార్త తెలుసుకున్న ముధోల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భోస్లే నారాయణరావు పాటిల్ సోమవారం జవలా(బి) గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చంద్రే తానూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పుండలిక్, ఉప అధ్యక్షులు సదాశివ పటేల్, ఎస్సీ విభాగ మండల అధ్యక్షుడు సాయినాథ్ పవార్, సీనియర్ నాయకులు చంద్రకాంత్, గోవిందరావు పటేల్, బెంబర్ సర్పంచ్ లక్ష్మ ణ, శెట్టి పటేల్, షేక్ సాజీద్, షాదుల్, బసిర్, మాజీ ఎంపీటీసీ నాగోరావ్, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్ల వెరిఫికేషన్

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని ధర్మోర గ్రామ పంచాయతీలో చేయూత పింఛన్ లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియను ఎంపిఒ సల్మాన్‌రాజ్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్ పథకానికి అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంతోపాటు వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.లబ్ధిదారుల కుటుంబ పరిస్థితులు, అర్హతలు, అందుబాటులో ఉన్న వివరాలను పరిశీలించి నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అర్హులైన ఏ ఒక్కరూ పింఛన్ సౌకర్యానికి దూరం కాకుండా, అనర్హులు జాబితాలో చేరకుండా వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. పింఛన్ లబ్ధిదారుల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అవసరమైన ధ్రువపత్రాలు, క్షేత్రస్థాయి వివరాలను పరిశీలించాలని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోని లబ్ధిదారులకు సంబంధించిన సమాచారాన్ని సక్రమంగా సేకరించి ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంజీవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని బిలోలి, కాండ్లి గ్రామలలో అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ ఫలాలు చేరువ చేసేలా సోమవారం నూతన రేషన్ కార్డుల పంపిణీ.ని ఘనంగా నిర్వహించారు.గ్రామ



సర్పంచ్ టి.నివేదిత రాజశేఖర్‌రావు, కాండ్లి సర్పంచ్ వెంకటేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వయంగా కొత్త కార్డులను అందజేసి అభినందించారు. అనంతరం సర్పంచ్‌లు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ పారదర్శకంగా అందడంలో రేషన్ కార్డులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. నూతన కార్డుల ద్వారా ఇకపై సకాలంలో నిత్యావసర సరుకులు అందుతాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కడారి రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి బి. ప్రత్యూష, జిపిఒ మహేందర్, రేషన్ డీలర్ నర్సింగ్‌రావు, గ్రామ పెద్దలు, విడిసి సభ్యులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలి డిప్యుటేషన్ రద్దుకు వినతి

**ప్రజాపక్షం / కెరమెరి :** కెరమెరి మండలం నీంగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శ్యామల డిప్యుటేషన్‌ను తక్షణమే రద్దు చేసి, తిరిగి తమ పాఠశాలకు పంపించాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆగర్వాడ సర్పంచ్ వాడ్రే రోజా సోనాజీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌కు చేరుకున్న గ్రామ ప్రజలు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఉపాధ్యాయురాలి లేకపోవడంతో పాఠశాలలో విద్యార్థుల చదువుకు తీవ్ర ఆటంకం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల విద్యాభ్యాసాన్ని దృష్టిలో ఉంచుకుని డిప్యుటేషన్ ఉత్తర్వులను ఉపసంహరించి, ఆమెను స్వస్థలానికి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మట్టి పరీక్షలతో భూసార పరిరక్షణ

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడితే పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటు భూమి ఆరోగ్యాన్ని కాపాడవచ్చని వ్యవసాయ విస్తరణాధికారి శేఖర్ తెలిపారు. సిర్పూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి పరీక్షల ప్రాముఖ్యతపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి నమూనాల సేకరణ విధానం, పరీక్షల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాఫ్ట్‌బాల్ పోటీలకు సనా అంజుమ్ ఎంపిక

**ప్రజాపక్షం / బెల్లంపల్లి టౌన్ :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని సనా అంజుమ్ జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. బిఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆమె ఉత్తమ ప్రతిభ కనబరిచి, కాకతీయ విశ్వవిద్యాలయం తరఫున జాతీయ పోటీలకు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. త్వరలో జరిగే పోటీల్లో పాల్గొననున్న విద్యార్థినిని అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

## ఆసరా పింఛన్ దరఖాస్తుల పరిశీలన

**ప్రజాపక్షం / వాంకిడి :** వాంకిడి మండలంలోని బంబార గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఆసరా పింఛన్ కోసం వచ్చిన దరఖాస్తులను ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బంబార సర్పంచ్ బెండరే కృష్ణాజీ, ఉపసర్పంచ్ జాడే సంతోష్, మండల పంచాయతీ అధికారి జావిద్ లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి దరఖాస్తు పత్రాలను తనిఖీ చేశారు. నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పింఛన్ అందేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందజేసి పరిశీలనకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వేళా పాళాలేని మద్యం విక్రయాలు

### కల్తీ జరుగుతోందంటూ స్థానికుల ఆగ్రహం

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ బస్టాండ్ ప్రాంతంలో మద్యం దుకాణాల నిర్వాహకులు ఎక్సైజ్ శాఖ నిబంధనలను బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా విక్రయాలు సాగిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటలకు తెరవాల్సిన దుకాణాలను ఉదయం 9:30 గంటలకే తెరిచి దందా మొదలుపెడుతున్నారు. రాత్రి 10 గంటలకల్లా అమ్మకాలు నిలిపివేయాల్సి ఉండగా, అర్ధరాత్రి దాటినా గుట్టుచప్పుడు కాకుండా మద్యం విక్రయిస్తూ జోరుగా సొమ్ము చేసుకుంటున్నారు. బస్టాండ్ లాంటి రద్దీ ప్రదేశంలో నిత్యం వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అలాంటి ప్రాంతంలో వేళాపాళా లేకుండా సాగుతున్న విక్రయాల వల్ల మద్యం ప్రియుల ఆగడాలు పెరిగిపోయి ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు అధిక లాభాపేక్షతో నాసిరకం సరుకును కలుపుతూ మద్యాన్ని కల్తీ చేస్తున్నారనే బలమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కల్తీ మద్యం తాగి ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ ప్రజా ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న వైన్ షాపులపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్‌తో కలిసి ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. గోలేటికి చెందిన లావుద్య మమత ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, జంగాం గ్రామానికి చెందిన కొడప అనుతారావు దివ్యాంగుల పింఛన్ ఇప్పించాలని కోరారు. పారిగాంకు చెందిన దుర్గే విశ్వనాథ్ గతంలో ఆగిపోయిన పింఛన్‌ను పునరుద్ధరించాలని, జిల్లా కేంద్రానికి చెందిన కాంబ్లే కీర్తిక మార్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నారు. సిర్పూర్ టి కి చెందిన గద్దల రమేష్ విశ్వకర్మ పథకం కింద రుణం మంజూరు చేయాలని, బాబాసాగర్ గ్రామానికి చెందిన పిప్పిరే బాబాజీ తన భూమి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని అర్జీ సమర్పించారు. ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు శాఖల సమన్వయంతో చర్యలు చేపడతామని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# పర్సంటేజీ ఇస్తేనే బిల్లు చెక్కుపై సంతకం

### ఉప సర్పంచ్‌పై కాంట్రాక్టర్ ఫిర్యాదు



**ప్రజాపక్షం / వాంకిడి :** పనులు పూర్తయినా బిల్లుల చెక్కుపై సంతకం చేయకుండా ఉప సర్పంచ్ పర్సంటేజీ డిమాండ్ చేస్తున్నారని కాంట్రాక్టర్ మండోకర్ అనిల్ ఆరోపించారు. మండల పరిధిలోని ఆకినిలో చేపట్టిన రహదారి అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం చేస్తున్నారని పేర్కొంటూ సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పాటిల్ జ్యోత్స్నకు ప్రజావాణిలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. రహదారి పనులను నిబంధనల ప్రకారం పూర్తి చేయడానికి ముందుగానే సొంత పెట్టుబడి పెట్టానని, ఇప్పుడు బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని అనిల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉప సర్పంచ్ కమీషన్ అడుగుతూ చెక్కుపై సంతకం పెట్టకుండా కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. పంచాయతీ రికార్డులు, పనులకు సంబంధించిన పత్రాలు, బిల్లులు, చెక్కు వివరాలను సమగ్రంగా పరిశీలించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నిబంధనల ప్రకారం రావాల్సిన బిల్లులను సకాలంలో చెల్లించేలా ఆదేశాలు జారీ చేయాలని అధికారులను కోరారు.

# ఎకో పార్కు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్‌పి ఓసిపి ప్రాంగణంలో నిర్మిస్తున్న ఎకో పార్కు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన పార్కు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పురోగతిని సమీక్షించారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణే ధ్యేయంగా సింగరేణి సంస్థ చేపడుతున్న పర్యావరణహిత చర్యల్లో భాగంగా ఈ పార్కును తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. వాటర్ ఫౌంటెన్లు, వాకింగ్ ట్రాక్, విద్యుద్దీపాలు, చెరువుతో పాటు ఇతర సుందరీకరణ పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌పి ఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, డిజిఎం (ఫారెస్ట్) హరినారాయణ, సివిల్ విభాగాధిపతి ఏ. రవికుమార్, డివైఎస్ఈ గుండెరావు, డివైఎస్ఇ (ఎలక్ట్రికల్) మధుకర్, సివిల్, ఫారెస్ట్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ దళితులకు రాజ్యాంగ హక్కులు కల్పించాలి

**ప్రజాపక్షం / జైనూర్ :** ఏజెన్సీ ప్రాంత దళితులకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలని ఏజెన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి జెఏసి జిల్లా అధ్యక్షుడు దౌనే ప్రకాష్ డిమాండ్ చేశారు. సోమవారం జైనూర్ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏజెన్సీలోని ఎస్సీల భూములకు పహానీలు ఇప్పించి బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలన్నారు. జిల్లాలో అర్హులైన ఎస్సీలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, పెరిగిన జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మావాడే దత్త, కష్మే అశోక్, జిల్లపల్లి శంకర్, వాగుమరి సంబాజీ, కోటంబె శ్రీహరి, వాగుమరి సంగ్రామ్, దేవ్ కామ్రే సాయిబ్ రావ్, కొమ్మే ప్రకాష్, గైక్వాడ్ మాధవ్, వాగ్ మారే పరశురాం పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై అప్రమత్తత అవసరం

**ప్రజాపక్షం / కెరమెరి :** యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, సైబర్ నేరాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిఐ వేణుగోపాల్, ఎస్ఐ రాజు సూచించారు. సోమవారం కెరమెరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల కలిగే శారీరక, మానసిక, చట్టపరమైన అనర్థాలను వివరించారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఎలాంటి అక్రమ సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు చేరవేయాలన్నారు. అనంతరం ఆన్‌లైన్ మోసాలు, ఓటిపి ఫ్రాడ్స్, ఫిషింగ్ లింకులు, సామాజిక మాధ్యమాల వేదికగా జరిగే నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటిపి, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని స్పష్టం చేశారు. ఇంటర్నెట్‌ను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెత్తాచెదారంతో తీవ్ర ఇబ్బందులు

### పరిష్కరించాలని గ్రామస్తురాలి వినతి



**ప్రజాపక్షం / వాంకిడి :** వాంకిడి గ్రామపంచాయతీ పరిధిలోని ఒకటో వార్డులో నివాసాల మధ్య చెత్తాచెదారం పేరుకుపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వార్డుకు చెందిన రాంటెంకి రశిక ఇంటి పరిసరాల్లో పెద్దఎత్తున చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై వార్డు సభ్యుడు, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు విన్నవించినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని తెలిపారు. వర్షాకాలం కావడంతో పరిసరాలు మరింత అపరిశుభ్రంగా మారి రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని, భవిష్యత్తులో అక్కడ ఎవరూ చెత్త వేయకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

### ఎస్ఐ కొమురయ్య



**ప్రజాపక్షం / సిర్పూర్ యు/ జైనూర్ :** ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిర్పూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ కొమురయ్య సూచించారు. మండలంలోని కోహినూర్ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం సైబర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఎటిఎం కార్డు సమాచారం, ఓటిపిలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత వివరాలను ఎవరికీ చెప్పవద్దని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వాడాలని, అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను స్వీకరించకూడదని తెలిపారు. పొరపాటున సైబర్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు తెలపడంతో పాటు టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేయూత పింఛన్ల క్షేత్రస్థాయి పరిశీలన

**ప్రజాపక్షం / కౌటాల :** చేయూత పింఛన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తూ అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు సూపరింటెండెంట్ మహేష్ తెలిపారు. సోమవారం కౌటాల మండలంలోని పార్డీ, వీరవెల్లి గ్రామపంచాయతీల పరిధిలో చేయూత పింఛన్లకు సంబంధించిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిబ్బంది నేరుగా లబ్ధిదారుల నివాసాలకు వెళ్లి వారి కుటుంబ పరిస్థితులు, వ్యక్తిగత వివరాలను సేకరించి ప్రభుత్వ అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అని నిర్ధారించారు. అనర్హులకు తావులేకుండా నిబంధనల ప్రకారం అర్హులందరికీ న్యాయం జరిగేలా నివేదికలు రూపొందిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/నేరడిగొండ: మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం కుమారి గ్రామంలో 'మన అంగన్వాడీ మన బాధ్యత' కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత నిపుణుడు నిఖిలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యలక్ష్మీ పథకం ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని అర్హులైన లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లక్ష్మణ్, అంగన్‌వాడీ టీచర్ చంద్రకళ, ఆశా వర్కర్ పుష్పలత, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## రహదారులకు మొరం



ప్రజాపక్షం/నేరడిగొండ: మండలంలోని పీచర ప్రభుత్వ పాఠశాల ఆవరణతో పాటు గ్రామంలోని ప్రధాన వీధుల్లో నిలిచిన బురదను తొలగించి, గ్రావెల్ పోయించినట్లు స ర్పంచ్ బైరి లింగవ్వ రాజేందర్ తెలిపారు. వర్షాల కారణంగా రాత్రింబవళ్లు ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న రాకపోకల అవస్థలను దృష్టిలో ఉంచుకుని సోమవారం ఈ ప నులు చేపట్టినట్లు చెప్పారు. రోడ్లపై మొరం వే యడంతో ఇబ్బందులు తొలగిపోవడంతో గ్రా మస్థులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశా రు.

## ఆసరా పింఛన్ లబ్ధిదారుల సామాజిక తనిఖీ

ప్రజాపక్షం/నేరడిగొండ: కుమారి గ్రామంలో సోమవారం డిఆర్‌పి రాజు, స్పెషల్ ఆఫీసర్ సతీష్ ఆసరా పింఛన్ల లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. అర్హులైన పేదలకే పింఛన్లు అందాలనే లక్ష్యంతో ఈ సామాజిక తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి దత్తహరి, ఆడేపు రవి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ పూజలు



ప్రజాపక్షం/మావల: మావలలోని శ్రీసాయి గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడికి ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ వివేక్ రాథోడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం మండపాన్ని సందర్శించిన వారికి వేద పండితులు ఆశీర్వచనం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.

## కార్మికులకు పనిముట్లు, రక్షణ పరికరాలు అందించాలి

### ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్‌పి 3, 3ఎ గని కార్మికులకు అవసరమైన పనిముట్లు, రక్షణ పరికరాలను యాజమాన్యం వెంటనే అందించాలని ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె. బాజీ సైదా డిమాండ్ చేశారు. సోమవారం ఎఐటియుసి ఆధ్వర్యంలో గనిపై నిరసన తెలిపి, మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు రక్షణ పరికరాలు అందించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. దీనివల్ల ఉత్పత్తి, ఉత్పాదకత దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. యాజమాన్యం తక్షణమే స్పందించి అవసరమైన పరికరాలు సమకూర్చకపోతే కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి మురళి చౌదరి, ఉపాధ్యక్షుడు తౌటం మల్లేష్, సహాయ పిట్ కార్యదర్శులు అంబాల రవి, కారుకూరి నగేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కాశిపేట విక్కీ, షిఫ్ట్ కార్యదర్శులు రవీందర్, భట్టారి శ్రీకాంత్, ఆడెపు సురేష్, సలిగంటి మహేష్, కార్మికులు పాల్గొన్నారు.

## పనుల వేగానికి నూతన షావల్ యంత్రం

### మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణ



ప్రజాపక్షం / రామకృష్ణాపూర్ : రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకు రూ.58 లక్షల వ్యయంతో నూతనంగా సమకూర్చిన షావల్ యంత్రాన్ని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఆర్‌కెపి ఓసిపిని త్వరలోనే పూర్తిస్థాయిలో ప్రారంభిస్తామన్నారు. ప్రాజెక్టు ముందస్తు పనుల్లో భాగంగా డంప్‌యార్డ్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో భూమి పనులను సమన్వయం చేసేందుకు ఈ యంత్రాన్ని వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఓవర్‌బర్డెన్ తొలగింపు, మట్టి, బొగ్గును డంపర్లలోకి వేగంగా లోడ్ చేయడంలో షావల్ కీలకంగా పనిచేస్తుందని, దీని ద్వారా పనులు మరింత ఊపందుకుంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం జివిఎల్. ప్రసాద్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి, ప్రాజెక్టు మేనేజర్ రామరాజు, డిప్యూటీ జిఎం రవీందర్, సూపరింటెండింగ్ ఇంజనీర్లు సంపత్, చంద్రమౌళి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత




ప్రజాపక్షం / జన్నారం : ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆరోగ్య సహాయకుడు కొల్లూరి కమలాకర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని తపాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై సోమవారం అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ భూమిలో కలవడానికి వందల ఏళ్లు పడుతుందని, ఫలితంగా భూసారం దెబ్బతింటుందన్నారు. వేడి ఆహార పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో ఉంచడం వల్ల హానికర రసాయనాలు చేరి క్యాన్సర్, హార్మోన్ల అసమతుల్యత వంటి సమస్యలు వస్తాయని హెచ్చరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో కాలువలు పూడిపోయి నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు ప్రబలి రోగాలు వ్యాపిస్తాయని, పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు నడుం బిగించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ నాగదీపాంజలి, సర్పంచ్ మురిమడుగుల కవిత, ఉపసర్పంచ్ మామిడి రాజన్న, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు చంద్రిక, రామారావు, గోపాల్, శ్రీనివాస్, ఆశా కార్యకర్త లలిత పాల్గొన్నారు.

## యువ టూరిజం పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రజాపక్షం / కాగజ్ నగర్ : యువ టూరిజం క్లబ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారని మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ తెలిపారు. కాగజ్ నగర్ మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం డ్యాన్స్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. డ్యాన్స్ విభాగంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన పేశెట్టి శ్వేత బృందం ప్రథమ స్థానం, నజ్రుల్ నగర్ నెంబర్ 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఆరోహి మండల్ ద్వితీయ స్థానం సాధించారు. డ్రాయింగ్ విభాగంలో రాస్పెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి రూపేష్ దేవనత్ ప్రథమ, కాగజ్‌నగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి ఎం. వెంకటేష్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రథమ స్థానం సాధించిన విజేతలు ఈ నెల 22న ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఈఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిలిపి ఉంచిన బైక్‌కు దుండగుల నిప్పు

### యువకుడికి తీవ్ర గాయాలు

ప్రజాపక్షం/ఎడపల్లి: ఇంటి ముందు నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనానికి అపరిచిత వ్యక్తులు నిప్పు పెట్టడంతో వాహనం పూర్తిగా దగ్ధమవ్వడమే కాకుండా, మంటలను ఆర్పే క్రమంలో ఒక యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన ఎడపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఎర్నాల శ్యామల పెద్ద కుమారుడు శుక్రవారం రాత్రి తమ హోమండా షైన్ మోటార్ సైకిల్ ను ఇంటి ముందు నిలిపి ఉంచి నిద్రపోయాడు. శనివారం తెల్లవారు జామున బైక్ మంటల్లో కాలిపోతుండటం గమనించారు. దీంతో శ్యామల పెద్ద కుమారుడు వెంటనే స్పందించి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించాడు. అయితే మంటల తీవ్రత ఒక్కసారిగా పెరిగి అతని పైకి వ్యాపించడంతో ఎడమ చెవి, ఎడమ భుజం కాలు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఎవరో అజ్ఞాత వ్యక్తులే తమ బైక్‌కు నిప్పు పెట్టారని బాధితురాలు శ్యామల తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు

## నాటిన మొక్కలు పరిరక్షించాలి

### ఎంఇఒ శ్రీనివాస్

ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి: నాటిన మొక్కలను పరిరక్షించాలని జక్రాన్‌పల్లి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. సోమవారం జక్రాన్‌పల్లి లో ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడారు. నేటి నుంచి మండలంలోని ఆయా గ్రామాల్లో పాఠశాలల విద్యార్థుల చేత ఏక్ పేడ్ మా కే నామ్, అమ్మ పేరు మీద మొక్కలు నాటడం కార్యక్రమంను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు నర్సరీ నుంచి తెచ్చిన మొక్కలను నాటించాలన్నారు. నాటిన మొక్కలను అందరూ పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్, విద్యా కమిటీ, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ




ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణిలో నాలుగు దరఖాస్తులు వచ్చాయని ఎంపిడిఓ సతీష్ కుమార్, తహసీల్దార్ కిరణ్మయి లు తెలిపారు. రెవెన్యూకు మూడు, ఫారెస్ట్‌కు సంబందించి ఒక దరఖాస్తు వచ్చాయన్నారు. వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు పంపించామని, వాటినే వెంటనే పరిష్కరించేలా చూడాలని వారికి సూచించామన్నారు. ప్రజలు ప్రజావాణిని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఎడపల్లి లక్ష్యంగా ముందుకు సాగాలి

### డిఎల్‌పిఒ నాగరాజు




ప్రజాపక్షం/ఎడపల్లి: పరిశుభ్రమైన గ్రామాన్ని ఆవిష్కరించడమే ధ్యేయంగా స్వచ్ఛ ఎడపల్లి లక్ష్యంతో ప్రతి ఒక్కరూ ముందకు సాగాలని బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం స్వచ్ఛ భారత్ మిషన్ అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్పంచ్, అధికారులు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ మోహన్, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, ఎస్బీఎం కో ఆర్డినేటర్ రాజు, హెచ్ఎం రవి కుమార్, ఉపాధ్యాయ బృందం, గ్రామ వార్డు సభ్యుడు బర్దిపూర్ విఠల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జానకంపేట్‌లో టిబి స్క్రీనింగ్ క్యాంప్

ప్రజాపక్షం/ఎడపల్లి: టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జానకంపేట్ గ్రామ పంచాయతీలో సోమవారం ఉచిత టిబి స్క్రీనింగ్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించారు. పరిసర ప్రాంతాల ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ, వ్యాధి లక్షణాలు ఉన్న వారికి వైద్య పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వినీత్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజాన్ని టిబి రహితంగా మార్చేందుకు సత్వర నిర్ధారణ, ముందస్తు చికిత్స ఎంతో అవసరమని పేర్కొన్నారు. క్యాంప్‌లో లక్షణాల ఆధారంగా యాక్టివ్ టిబి స్క్రీనింగ్‌తో పాటు ఎక్స్ రే నాట్ పరీక్షలు, హెచ్ఐవీ, సిపిలిస్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ మేరకు గ్రామంలో ఎక్స్ రే స్క్రీనింగ్ 93 మందికి కపం సేకరణ సేకరణ పక్రియ 73మందికి, హెచ్ఐవి పరీక్షలు 75మందికి, సిపిలిస్ పరీక్షలు 75మందికి, ఆర్బీఎస్ పరీక్షలు 75మందికి నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఎస్, టీబీ నోడల్ ఆఫీసర్, ఎంపీహెచ్ఎస్ఎ, మ్మెలేహచ్‌పీలు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సర్పంచ్ అనురాధ కిషన్ గౌడ్, గ్రామ కార్యదర్శి ముజప్పార్ బేగ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమం





**ప్రజాపక్షం /కుంటాల :** స్వాతంత్ర్య ఉద్యమం నుంచి మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు, ప్రజా ఉద్యమాల్లో ఆయన పాత్ర మరువలేనిదని పలువురు వక్తలు అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాలను, త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడ్డెటి గంగాధర్, కల్లూరు సర్పంచి పెంటవార్ దశరథ్, పరికిపండ్ల వెంకటరమణ, గంగయ్య,గజేంధర్,జక్కని రవి తేజ,బొంతల పోశెట్టి, భోగ లక్ష్మణ్,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ మంత్రి ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ వర్ధంటి సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ఘన నివాళులు అర్పించారు బస్టాండ్ కేంద్రం లో గల కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం కి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ కొండాలక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమానికి, చేనేత కార్మికుల సంక్షేమానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.1969 తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా త్యజించిన గొప్ప దేశభక్తుడని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు మెరుగు భోజన్న,ప్రధాన కార్యదర్శి మాసం అనిల్ కుమార్ ఆలయ కమిటీ అధ్యక్షుడు సిరిపురం చంద్ర మోహన్,కోశాధికారి కటకం నగేష్ , వడ్లకొండ సురేందర్,గుండు మల్లేష్, కొమారి దయాకర్,కొండ స్వామి, వార్డ్ సభ్యులు సాయి, ఆడెపు కిరణ్, కటకం ప్రసాద్,కదెరుగుల గోవర్ధన్,వడ్లకొండ శ్రీనివాస్,ఉసికెల శేఖర్,బిట్లింగ్ సంతోష్ పద్మశాలి సంఘ పెద్దలు మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### తెలంగాణకు జాతిపిత బాపూజీ

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** తెలంగాణ తొలి ఉద్యమకారుడు,మంత్రి పదవి కూడా లెక్క చేయని మహావీరుడు తెలంగాణకు జాతిపిత శ్రీ కొండా లక్ష్మి బాపూజీ మార్కండేయులు( పద్మశాలీలు) నినదించారు. సోమవారం మండల కేంద్రంలో శ్రీ కొండ లక్ష్మి బాపూజీ వర్ధంతి వేడుకలను శ్రీ మార్కండేయ ఆలయ ప్రాంగణంలోఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణను సాధించాలనే సంకల్పంతో తన ఉద్యమాన్ని ఉధృతం చేసి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేసిన ఏకైక వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ,తన మంత్రి పదవిని త్యాగం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేసిన మహనీయుడని, ఇవే కాకుండా హైదరాబాదులోని తన సొంత స్థలాన్ని తెలంగాణ భవనానికి విరాళంగా అందించి మలి విడత ఉద్యమానికి కూడా ఊపిరి పోసారని ఇటువంటి మహనీయునికి ప్రభుత్వం తెలంగాణ జాతిపితగా గౌరవించి ఆయన స్మృతికి కారకులు కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సామల వీరయ్య,ఆడెపు లక్ష్మీనారాయణ,శివలింగం, ఆడెపు శ్రీనివాస్, పరికిపండ్ల గంగయ్య, భీమలింగం, గుంటుకు నవీన్, యోగేష్, మంచాల శంకర్, సామల భూమేష్,జిట్టా శ్రీనివాస్, పెంట నాగభూషణ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## సోషల్ మీడియా ప్రచారం అవాస్తవం

**ప్రజాపక్షం/ముత్తారం :** రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలకు పనులు జరుగుతున్నాయంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డు సభ్యుడు రామగళ్ల రమేష్ స్పష్టం చేశారు. తన కుమార్తెకు ప్రైవేట్ ఉద్యోగం విషయమై మంథనిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కు వెళ్లిన మాట వాస్తవమేనని ఆయన తెలిపారు.అయితే అక్కడకు వెళ్లి వారం రోజులు గడుస్తున్నా తన కూతురికి ఎలాంటి ఉద్యోగం ఇప్పించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో తనకు ఎలాంటి సహాయం అందకపోయినా,సోషల్ మీడియా వేదికగా మంత్రి శ్రీధర్ బాబు వెంటనే స్పందించి పని పూర్తి చేశారంటూ తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. ఇంకొకసారి ఎప్పుడైనా వాస్తవాలు తెలుసుకోకుండా ఇలాంటి తప్పుడు ఆరోపణలు అల్లి తే ఊరుకునేది లేదని, చట్టపరమైన చర్యలు ఉంటాయని రామగళ్ల రమేష్ అన్నా రు.

## మతసామరస్యానికి గణేష్ ఉత్సవాలు వేదిక కావాలి

### ఆప్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** శ్రీ సంకల్ప్ వెల్ఫేర్ సొసైటీ సభ్యుల ఆహ్వానం మేరకు నిర్మల్‌లో నిర్వహించిన గణేష్ ఉత్సవాల అన్నదాన కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి తన వంతు సహకారంగా ఆయన 25 కేజీల కంది పప్పును అందజేశారు.ఈ సందర్భంగా సయ్యద్ హైదర్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు కేవలం భక్తికే పరిమితం కాకుండా సోదరభావం,మతసామరస్యం మరియు ఐక్యతను చాటేలా జరగాలని ఆకాంక్షించారు. అన్నదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చి, వారి మధ్య పరస్పర ఆత్మీయతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శ్రీ సంకల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో చేపట్టే మరిన్ని సేవా కార్యక్రమాల్లో కూడా తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. సమాజంలో ఐక్యతను పెంపొందించే దిశగా సొసైటీ మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆప్ జనరల్ సెక్రటరీ సీ.హెచ్.వినోద్, స్పోక్స్ పర్సన్ వసంత రావు,సోషల్ వర్కర్ ఎక్తా బ్లడ్ బ్యాంక్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ సాజిద్,తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణం, మరమ్మతులకు యూనియన్ బ్యాంక్ రుణాలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేక గృహ రుణ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. రీజినల్ హెడ్ కె.నటరాజ్ సూచనల మేరకు పెద్దపల్లి జెండా రోడ్డులోని బ్యాంకు శాఖలో ఈ పథకంపై ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైల్ లోన్ విభాగం అధిపతి సంతోష్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో గృహ రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. కొత్త ఇంటి నిర్మాణంతో పాటు ఇళ్ల మరమ్మతులు, పునరుద్ధరణ పనులకు కూడా ఈ రుణ సదుపాయం వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఆసక్తి ఉన్నవారు జన్‌సమర్థ్ అంతర్జాల వేదిక ద్వారా సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. పూర్తి వివరాలు, అర్హతల కోసం సమీపంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖను గానీ,రిటైల్ లోన్ విభాగాన్ని గానీ సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ వైకుంఠ రావు, బ్యాంకు సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## గణనాధునికి పూజలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పెద్దపల్లి పట్టణంలోని ప్రగతినగర్‌లో గల శ్రీ సిద్ధి వినాయక మంటపంలో కొలువైన గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సోమవారం గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రగతి నగర్ లోని వినాయక మండపంలో ఆర్యవైశ్య పెద్దపల్లి మండల సంఘం అధ్యక్షులు,బిజెపి సీనియర్ నాయకులు కాసనగొట్టు విజయ్‌కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంప్ సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మెగా హెల్త్ క్యాంప్ పోస్టర్‌ను సోమవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు.సెప్టెంబర్ 23న స్థానిక ఆయుష్ వింగ్స్ హాస్పిటల్,జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లిలో జరిగే ఈ మెగా హెల్త్ ఆయుర్వేద క్యాంప్‌ను పెద్దపల్లి జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయుష్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ జి.ఎన్. అరుణ,ఆయుర్వేద సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి. శోభారాణి,వైద్యాధికారులు డాక్టర్ కె. అమర్‌నాథ్, డాక్టర్ వి.మారుతి,జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ ఎస్. విద్యాసాగర్,తదితరులు పాల్గొన్నారు.

## అంబంలో ఎలక్ట్రిక్ వైర్లు చోరీ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నూతనంగా నిర్మిస్తున్న ఒక ఇంట్లో చొరబడిన అపరిచిత వ్యక్తులు వేలాది రూపాయలు విలువైన విద్యుత్ వైర్లను ఎత్తుకెళ్లిన సంఘటన ఎడపల్లి మండలం అంబం గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అంబం గ్రామానికి చెందిన సున్నపు మల్కయ్య అంబం గేట్ సమీపంలో నూతనంగా ఇల్లు నిర్మించుకుంటున్నారు. శనివారం మధ్య రాత్రి సమయంలో అజ్ఞాత వ్యక్తులు ఇంట ప్రవేశించి, భవన నిర్మాణం కోసం తెచ్చిన సుమారు రూ. పది వేల విలువ గల ఎలక్ట్రిక్ వైర్లను దొంగిలించి పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## వ్యక్తిత్వ వికాసంపై సర్టిఫికెట్ కోర్సు

**ప్రజాపక్షం/భైంసా :** భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పర్సనాలిటీ డెవలప్‌మెంట్ త్రూ అష్టంగ యోగా అనే అంశంపై నిర్వహిస్తున్న సర్టిఫికెట్ కోర్సు రెండో రోజు కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. కెమిస్ట్రీ, ఫిజిక్స్ జువాలజీ విభాగాల సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డా. కె. రఘునాథ్ వక్తగా హాజరై, అష్టాంగ యోగలో భాగమైన ప్రాణాయామం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రాణాయామం ద్వారా శ్వాస నియంత్రణ, ఏకాగ్రత,మానసిక ప్రశాంతతతో పాటు వ్యక్తిత్వ వికాసానికి కలిగేప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులకు వివిధ ప్రాణాయామ పద్ధతులను ప్రాయోగికంగా వివరించి,వాటిని సరైన విధంగా ఆచరించే విధానాన్ని కూడా తెలియజేశారు.అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కార్మికుల కుటుంబాలకు గణపతి దీవెనలు ఉండాలి

### జీఎం లలిత్ కుమార్



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** గణపతి నవరాత్రుల సందర్భంగా ఆదివారం రాత్రి గోదావరిఖని బస్టాండ్ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతిని సింగరేణి ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ అధికారులతో కలిసి దర్శించుకున్నారు.అనంతరం కార్మికుల కుటుంబాలకు గణపతి దీవెనలు ఉండాలని కోరుకుంటూ కాలనీ కార్మికుల కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు.పిలువగానే బస్టాండ్ కాలనీకి విచ్చేసిన జి.ఎంకు ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను,నాయకులు ఆవుల రవి కుమార్,కోటగిరి పాపయ్య, మడ్డి కిరణ్‌తో పాటు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హరిపురం బస్టాండ్‌లో వర్షపునీరు నిల్వకుండా చర్యలు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం హరిపురం బస్టాండ్ ప్రయాణికుల ప్రాంగణానికి గ్రామ సర్పంచ్ సమత తిరుపతి ప్రత్యేక చొరవతో ఇబ్బందులు ఎట్టకేలకు మోక్షం లభించింది. కొంతకాలంగా ఈ బస్టాండ్ ఆవరణం రోడ్డు కంటే కిందకు ఉండటం వల్ల వర్షం కురిసినప్పుడల్లా నీరు నిలిచిపోయేది.దీంతో బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు, స్థానికులు తీవ్ర అవస్థలు పడేవారు.ప్రయాణికుల కష్టాలను గుర్తించిన స్థానిక సర్పంచ్ మెంగని సమత తిరుపతి ప్రత్యేక చొరవ తీసుకున్నారు.వర్షపు నీరు నిల్వ ఉండకుండా బస్టాండ్ ఆవరణలో పూర్తిగా సిమెంట్ తో ఫ్లోరింగ్ పనులు చేయించి మరమత్తులు పూర్తి చేశారు.ఈ పనులు పూర్తి కావడంతో బస్టాండ్ ప్రాంతం శుభ్రంగా మారడమే కాకుండా,ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.దశాబ్దాల ఇబ్బందులను తొలగించినందుకు స్థానికులు,ప్రయాణికులు అధికారులకు,ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.